# మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, నవంబర్ 12, 2023 | పేజీలు :




### కారును నమ్మితే

# బతుకులు ఆగం

- పింఛన్ డబ్బులకు ఆశపెట్టి నిరుద్యోగ జీవితాలతో ఆడుకుంటున్నాడు
- గ్రామాలల్లో వార్డుకో బెల్ట్ షాప్, చిన్న వయస్సులో వితంతులుగా మహిళలు
- కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



**లింగాల ఘనపురం, నవంబర్ 11, మనం న్యూస్ నవంబర్ :** పది సంవత్సరాల కారును నమ్ముకుంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని, మన బ్రతులు ఏమి మారలేదని మళ్ళీ ఆ పార్టీని నమ్మి మోసపోవద్దు అని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని నవాబుపేట, నెల్లుట్ల, బండ్లగూడెం, లింగాల ఘనపురం గ్రామాలల్లో ఆమె శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ కడియం శ్రీహరి నాలుగు సార్లు మంత్రిగా ఉండి నియోజకవర్గమును ఏమి అభివృద్ధి చేసాడో ప్రజలకు చెప్పాలని అన్నారు. ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావు, ఏమైనా బుద్ధి ఉండాలని ఆమె విమర్శించారు. కడియం శ్రీహరి మాటలు నమ్మి మోసపోవద్దు అని ప్రజలను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమ్మమ్మలకు, నాన్నమ్మలకు పింఛన్ ఆశా చూపిస్తూ, మనవడు, మనవరాల కు ఉద్యోగాల నోటిఫికేషన్ వేయకుండా వారి జీవితాలతో చలగటం ఆడుతున్నాడని మండిపడ్డారు. గ్రామాలల్లో అభివృద్ధి లేదు కాని వాడ వాడల్లో మధ్యం బెల్ట్ దుకాణాలు ఉన్నాయని, మద్యానికి బానిసలై చిన్న వయస్సులోనే మహిళలు వితంతులుగా మారుతున్నారని ఆమె ఆరోపణ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని ఆమె గుర్తుచేశారు. మొదటి సారిగా మహిళా అభ్యర్థిగా వచ్చాను ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని ప్రజలను -మిగతా 2లో

### రెండు పర్యాయాలు అధికారంలో ఉండి

# ఏం చేసారు ? ఇప్పుడు ఏం చేస్తారు ?

- బిఆర్ఎస్ మాయ మాటలను హామీలను ప్రజలు ఎవరు నమ్మే స్థితిలో లేరు ?
- అధికారంలోకి రాగానే మొదటి నెలలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- పత్రికా విలేఖరుల సమావేశంలో నాయిని



**హనుమకొండ, నవంబర్ 11, మనం న్యూస్ :** హనుమకొండ విశాల్ భవన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలే ఖరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ మన నిధులు నీళ్ళు నియామకాల ఆకాం క్షతో ఏర్పడిన తెలంగాణలో తెలంగాణా ప్రజలకు ఆడి ఆశే అయ్యింది. బాగు పడ్డారంటే అది కేవలం కేసిఆర్ కుటుంబమే, పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదు నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మ హత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ (మేడిగడ్డ బ్యారేజీ) పిల్లర్లు కుంగిపోయిన ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చింది బ్యారేజ్ ప్లానింగ్, డిజైన్ సరిగా లేదని తేల్చింది ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ ఆపరేషన్ మెయిం టెనెన్స్ వైఫల్యం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 35 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కు రూపొందిస్తే కేసీఆర్ రిడిజైన్ పేరుతో వేల కోట్లు దండుకున్నాడు. ప్రజా దీవెన యాత్రతో మీము డివిజన్ లో ఇంటింటికి తిరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహిళలు హారతులు పడుతున్నారు. రెండు పర్యాయాలు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి సమాన్యులకు చేసింది ఏంలేదని వాపోయారు. 18 వేల మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణా రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లో ఉంది.

గత ఆరేళ్ల లెక్కలను బట్టి 2016 - 2017 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి 1.29 లక్షల కోట్ల అప్పు ఉంటే 2021 - 2022 ముగిసేసరికి అప్పు 2.86 లక్షల కోట్లకు చేరనుంది. రాష్ట్రంపై అక్షరాల ఆరేళ్లలో లక్ష 57 వేల కోట్ల రూపాయల అదనపు భారం పడింది. మొత్తానికి ఇరు రాష్ట్రాలు అప్పుల సేకరణలో -మిగతా 2లో

### రోజు రోజుకు ఆరూరికి

# పెరుగుతున్న ప్రజాదరణ

- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ భారీగాలో చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్



**వరంగల్, నవంబర్ 11, మనం ప్రతినిధి :** కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు బిఅర్ఎస్ పార్టీ లో భారీగా చేరుతున్నారు. హన్మకొండ లోని అరూరి రమేష్ నివాసంలో వంజలకలగూడెం, వంగపహాడ్, హసన్‌పర్తి గ్రామాలకు చెందిన 300 మందికి పైగా వర్ధన్నపేట నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది . -మిగతా 2లో

# అక్కున చేర్చుకోండి..మీ రుణం తీర్చుకుంటా

- మీ ప్రాంతం బిడ్డను..ఆదరించి గెలిపించండి
- ప్రతి గుమ్మం తడుతూ ప్రచారం
- బజ్జీలు వేస్తూ కార్యకర్తలను ఉత్తేజ పరిచిన పల్లా
- రాజేశ్వర్ రెడ్డిని ఆశీర్వదిస్తున్న మహిళలు బిఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్





**జనగామ, సెప్టెంబర్ 11, మనం ప్రతినిధి :** ఆశీర్వదించి అక్కున చేర్చు కుంటే, అభివృద్ధి చేసి మీ రుణం తీర్చు కుంటానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 2,3,4,13,16,19 వార్డుల్లో ఆయన -మిగతా 2లో

# రోజు రోజుకు అరూరికి

**మొదటి పేజీ తరువాయి....** వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు రాజకీయాలకు అతీతంగా బిఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని తెలంగాణ ప్రజలు అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నారని సంక్షేమ విషయంలో అధినేత కెసిఆర్ రాజిపడే ప్రసక్తి లేదని పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కేసిఆర్ రైతులకు రైతుబంధు రైతు భీమా 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తూ రైతులను అక్కున చేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గం మనకు శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ నాకు మూడోసారి అవకాశం ఇచ్చినందున మీరందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో...ఐనవోలు మండలం ముల్కల గూడెం గ్రామం నుండి... గుండెకారి రాజు – బీజేపీ గ్రామ శాఖ అద్యక్షుడు వీరితో పాటు రాజ గోపాల్ రెడ్డి, రాజాలు, రాజు, వెంకన్న, గౌతమ్, వెంకటయ్య వీరితో పాటు తదితరులు... వంగపహడ్ గ్రామం నుండి .... పసుల జెడ్సన్, సిలివెరు సునీల్, గణేష్, అఖిల్, కళ్యాణ్, అక్షయ్, స్వామీ, శ్రీకాంత్, కార్తిక్, సృజన్ విరితో పాటు తదితరులు...హసన్‌పర్తి గ్రామం నుండి ... బాషాబోయిన రాజు యాదవ్ – మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉప్పుల యుగెందర్ – మున్నురు కాపు సంఘం, తోట కన్నయ్య, కుమారస్వామి, రవీందర్, సాంబయ్య, రాజు, సంపత్, రాకేష్, కుమార్, శివమణి, కార్తిక్, సిద్దు, ప్రవీణ్, కమల్ పవన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## రెండు పర్యాయాలు అధికారంలో ఉండి...

**మొదటి పేజీ తరువాయి...** పోటీ పడుతున్నట్లుగా తాజా లెక్కలతో తెలుస్తుంది. అధికారం కోల్పోతామనే భయంతో కొందరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై దాడులుకు పాలపడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు దీనిని మేము ఖండిస్తున్నాం.నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. కాంగ్రెస్ పార్టీ అధికరాంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద సామాన్య ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తాం, 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందో చుపెడుతాం. మీరు ఈ దశాబ్ద కాలంలో ఏం అభివృద్ధి చేసారో ఒక్కటి చెప్పండి అంటే చెప్పలేరు ఎందుకంటే వారు ప్రజలకు చేసిన ఏ ఒక్కమంచి పనిలేదు, కాజిపేట బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కాలేజీ కట్టిస్తామన్న అప్పటి ఉప ముఖ్యమంత్రి మాటలు నీటి మూతలుగానే ఉన్నాయి, ఏదయినా ఉన్నదంటే అది ఒకటే అదే భూకబ్జాలు, చెరువు, కుంటలు ఎఫ్‌టిఎల్ భూములు ఇది అయితే పక్క చేసారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం లేదు. అదే బిఆర్ఎస్ పార్టీలో డబల్ బెడ్ రూమ్ డివిజన్ లు ఉన్నాయి వరంగల్ పశ్చిమలో ప్రజల సొమ్ములతో అధికారా దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎమ్మెల్యే బిఆర్ఎస్ ప్రభుత్వంఅందని ద్రాక్షలా మారిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందకుండా ఎమ్మెల్యే అనుచరున గానానికే సంక్షేమ పథకాలు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొదటి నెలలోపే అరుహులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం. భూకబ్జాదారులపై చర్యలు తీసుకుంటాం పేద ప్రజలకు రక్షణ కలిపిస్తామాని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గందాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా మైనారిటీ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, టిపిసిసి ఎస్సీ డిపార్టుమెంటు కో–అర్డి నేటర్ ఎంపి ఆనంద్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు నాయిని లక్ష్మా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనిల్ పాల్గొన్నారు.

# అక్కున చేర్చుకోండి..

**మొదటి పేజీ తరువాయి..**ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల నుంచి అపూర్వమైన స్పందన లభించింది జనమంతా మంగళహారతులతో నీరాజనాలు పలికారు. జై కేసీఆర్, జై పల్లా జయహో బిఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు. ప్రతి ఇంటికెళ్లి తెలంగాణ ప్రభు త్వంలో కేసీఆర్ అందించిన పథకాలు, సంక్షేమ కార్యక్ర మాలకు సంబంధించిన కరపత్రాలను అందిస్తూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పల్లా బజ్జీలు వేస్తూ వ్యాపారులు, కార్యకర్తలను ఉత్తేజపరి చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చిన సీఎం కేసీఆర్ ను దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తనను భారీ మెజా ర్టీతో ఆశీర్వదిస్తే అభివృద్ధి జోరందు కుంటుందని చెప్పారు. బిఆర్ఎస్ అంటే తెలంగాణకు భరోసా అని పేర్కొన్నారు. జనగామ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచార రథాలను సిద్ధం చేయించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం పూజలు నిర్వహించి ప్రచార రథాలను నియోజకవర్గ నేతలతో కలిసి ప్రారంభించారు.

## ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



**లింగాల ఘన్‌పూర్, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గం లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ ప్రచార సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర.

# కారును నమ్మితే బతుకులు ఆగం

**మొదటి పేజీ తరువాయి....** కోరారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు వెంటనే అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు (శివకుమార్), రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి, జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, పోరెడ్డి మల్లారెడ్డి, నియోజకవర్గం యాత్ అధ్యక్షులు అనిల్, మండల కోఆర్డినేటర్ సదానాదం, ప్రచార కార్యదర్శి నీలం మోహన్, మండల యూత్ అధ్యక్షులు సంపత్, గ్రామాల సర్పంచ్ లు సాధం విజయ మనోహర్, బొట్ల భాస్కర్, ఎంపీటిసి బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు రంపే రాజు, బత్తిని అశోక్, రాజారవీందర్ రెడ్డి, వేమల్ల వెంకట్ రెడ్డి, నెల్లుట్ల గ్రామ వార్డు మెంబర్స్ దీకొండ రాజు, స్రవంతి భాస్కర్, యకమ్మ యాదగిరి, కొయ్యడ సుమన్, క్లస్టర్ ఇంచార్జ్ దామెర నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, బంద్రు శ్రీకాంత్, వేణు, భీమా రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర పార్టీ జెండా కప్పి ఆహ్వానిచ్చారు.

### కిట్స్ వరంగల్‌లో ఐఎస్‌టిఈ కిట్స్‌డబ్ల్యు స్టూడెంట్

# చాప్టర్ కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నిక, పోస్టర్ ఆవిష్కరణ












**హసన్‌పర్తి, నవంబర్ 11, మనం న్యూస్ :** నూతన సాంకేతికత పై వినూత్న రీతిలో విద్యార్థి వర్క్ షాప్, కాన్ఫరెన్స్ లను నిర్వహించడానికి కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీ ఏర్పాటు జరిగిందని. కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఐఎస్‌టిఈ కిట్స్‌డబ్ల్యు స్టూడెంట్ చాప్టర్, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) వారు ఐఎస్‌టిఈ కిట్స్‌డబ్ల్యు స్టూడెంట్ చాప్టర్ విధ్యార్థుల కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నిక "2023-2024 విద్యా సంవత్సరానికి గాను జరిగింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ~ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీ పోస్టర్ ను కిట్స్‌డబ్ల్యు క్యాంపస్‌లో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ రాజ్య సభ ఎంపి, కిట్స్‌డబ్ల్యు చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కిట్స్‌డబ్ల్యు కోశాధికారి పి నారాయణరెడ్డి నూతన సాంకేతికత పై వినూత్న రీతిలో సాంకేతిక పరిశోధనల పై విద్యార్థి వర్క్ షాప్ లను, కాన్ఫరెన్స్ లను నిర్వహించడానికి కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీ ఏర్పాటు చేసినందుకు ఐఎస్‌టిఈ కిట్స్‌డబ్ల్యు స్టూడెంట్ చాప్టర్ ను అభినందించారు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక కార్యక్రమాల నిర్వహణ, భాగస్వామ్యంతో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారన్నారు. ఇది వారి నైపుణ్యాలను పంచుకోవడానికి మెరుగుపరచడానికి దారి తీస్తుంది. పార్శ్వ ఆలోచనను పెంపొందించడానికి విద్యార్థులు వాస్తవ ప్రపంచ సమస్యలను స్వీకరించాలి, విద్యార్థులు కూడా నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, అధునాతన టెక్నాలజీ వైపు ఉన్నత స్థాయి ఆలోచనలకు అలవాటు పడ్డారని ఆయన తెలిపారు.

ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం, పాల్గొనడం ద్వారా విద్యార్థులు కూడా నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అధునాతన సాంకేతికత పట్ల ఉన్నత స్థాయి ఆలోచనలకు అలవాటు పడతారని ఆయన ఆకాంక్షించారు. ఐఎస్‌టిఈ న్యూఢిల్లీ, నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హెడ్, సెంటర్ ఫర్ ఐస్వేర్ అర్ఈ (సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్) ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి ప్రకారం, విద్యార్థులు తమ తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోవడానికి, నైపుణ్యాలను సాధించడానికి వర్క్‌షాప్‌లకు హాజరు కావాలి. నూతన విద్యార్థులు సాంకేతిక కార్యక్రమాల నిర్వహణలో నాణ్యత పాటించాలని సూచించారు.

కొత్తగా ఎన్నికైన ఐఎస్‌టిఈ కిట్స్‌డబ్ల్యు విద్యార్థి చాప్టర్‌లో విద్యార్థి అధ్యక్షుడు, కె మణిజయంత్, ప్రధాన కార్యదర్శులు, కౌశిక్, సోనీ రాజ్, జాయింట్ సెక్రటరీలు హెచ్ శ్రీగౌరీ జాహ్నవి, మణిచరణ్, కె కౌస్తుభ, ఎస్ స్నేహ, కె ఇందు, బి రుషికేష్, ఆసిఫ్, ఉపాధ్యక్షులు పి విద్యాశ్రీ, కెవిఆర్ఎస్ తేజ, దివ్యశ్రీ, రాజేష్, సుధీంద్ర, ప్రణవ్, సాయిప్రీతం, ఎన్ శ్రీయ ఎం అభిషేక్, కోశాధికారి, వి.వైష్ణవి, ఎ. అఖిలేంద్ర, అభిచరణ్ ఎంపికైనారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో, ఐఎస్‌టిఈ న్యూఢిల్లీ, నేషనల్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్, హెడ్, సెంటర్ ఫర్ ఐస్వేర్ అర్ఈ, ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి, విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ వి శంకర్, అసోసియేట్ డీన్, ఈఈఈ అసోసియేట్ ప్రొఫెసర్, ఎం నరసింహారావు, ఐఎస్‌టిఈ, చైర్మన్, కిట్స్‌డబ్ల్యు స్టూడెంట్ చాప్టర్, డా హెచ్ రమేష్ బాబు, సెక్రటరీ కమ్ ట్రెజరర్, హెడ్, ఐటి విభాగం, డా టి సెంథిల్ మురుగన్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, హెడ్ ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి ప్రభాకరా చారి, ఫ్యాకల్టీ ఇంచార్జి, టెక్నికల్ క్లబ్, డా బి విజయకుమార్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు వరుసగ, సృజన్ వర్మ, అజిత్, సౌజన్య(సి ఎస్ఈ కిషోర్, రమేష్, శ్రీనివాస్ రావు, గౌతం, రాజిరెడ్డి, సౌజన్య (ఈసిఈ), ప్రదీప్, శైలజ, అనిత, ముఖీం, అందరు డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, ఫ్యాకల్టీ, స్టాఫ్, 120 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న విజయారెడ్డి



శ్రీనగర్ కాలనీ, మనం న్యూస్: పి. విజాయారెడ్డి ప్రచారం చేస్తు దూసుకుపోతోంది. బైక్‌పైన వాడవాల తిరుగుతూ ప్రచారంలో ముందుంది. ప్రజలందరూ తనకే ఓటు వేయాలని అభ్యర్థిస్తుంది.

## సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా ప్రతి ఆడబిడ్డకు అండ



**పరకాల, నవంబర్ 11, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో శనివారం పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి గ్రామానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డి కి గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఆడ బిడ్డకు సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా నెలకు రు.3000 అమలు చేస్తామంటూ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు రాజకీయ పార్టీ లకు అతీతంగా అందజేసామని అన్నారు.ఏనాడు రైతు కరెంట్ కష్టాలకు గురికాలేదని, 24 గంటల కరెంట్ రైతు సంతోషంగా ఉన్నారని అన్నారు. పనిచేసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ గెలిపించడానికి సిద్దంగా ఉన్నారని, ప్రతిపక్షాలకు తెలంగాణలో చోటులేదని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వరంగల్ తూర్పులో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**వరంగల్, నవంబర్ 11, మనం న్యూస్ :** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గోపాల నవీన్ రాజ్, 20 డివిజన్ టిఆర్ఎస్ కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్ లు బాసాని శ్రీనివాస్, బత్తిని వసుంధర, తత్తరి లక్ష్మణ్, కేడల జనార్ధన్, డివిజన్ నాయకులు బిల్లా పవన్, తోట వేణు, మబ్బు ప్రవీణ్, కొప్పుల సతీష్. కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# మొగుళ్ళపల్లి మండలంలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్



**మొగుళ్ళపల్లి, నవంబర్ 11, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో అధికార బిఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు ఖాళీ అవుతుంది. ఉద్యమ ప్రస్థానం నుండి తెలంగాణ రాష్ట్ర సమితిలో పనిచేసిన ఉద్యమ నాయకులకు జరుగుతున్న అవమానాలను భరించలేక బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి ఉప్పొంగే వరదల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలో శనివారం మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన అధికార బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి నాయకత్వంలో సుమారు 50 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. సబ్బండ కులాల హక్కుల సాధన కోసం సాధించుకున్న తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అధికార పీఠం ఎక్కి తెలంగాణ సంపదనంతా దోచుకుంటూ..రాష్ట్రంలోని యువతను నిర్వీర్యం చేస్తూ, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా విద్యార్థి, యువకులను తాగుబోతులుగా మార్చుతూ. ప్రశ్నించే తత్వం నుండి బానిసలను చేసుకుంటున్నా ఈ కల్వకుంట్ల కుటుంబాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎల్దండి శేఖరయ్య, ఎల్దండి రాజు, ఎల్దండి వెంకటేష్, ఎల్దండి నారాయణ, ఎల్దండి అంకూస్, నాగలగాని రాజు, గైకోటి శ్రీనివాస్ లున్నారు. కాంగ్రెస్ క్యాతరాజు రమేష్, నాయకులు పాల్గొన్నారు.

# కొమ్మూరిని గెలిపించండి



**నర్మెట్ట, నవంబర్ 11, మనం న్యూస్ :** నియనియోజకవర్గ పరిశీలకుడిగా, జడ్పిటిసి గా, ఎమ్మెల్యేగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కొమ్మూరు ప్రతాపరెడ్డి నే గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని హనుమంతపూర్ ఆవాస ప్రాంతాలలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు గతంలో కొమ్మూరి మండలానికి చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలన దోపిడీ రాజ్యాంగ మారిందని భూకబ్జాలు అక్రమ కేసులు బెదిరింపులకు ఈ నియోజకవర్గము అట్టుడికి పోయిందని ఎన్నికల్లో కాంగ్రెస్ నే గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాల జిల్లా మండల స్థాయి నాయకులు దేవులపల్లి భాగ్యమ్మ, బండి అశోక్, ప్రజ్ఞాపురం శ్రీధర్, కాల్వ అశోక్, ఇరుగు మహేందర్, చెవుల పరిచరాములు, లాలునాయక్, ఇట్టిపోయిన శేఖర్, మేక రవి, భూష అంజయ్య, వలబోజు శ్రీను, ఆళ్ళ లక్ష్మయ్య, లొంక ప్రవీణ్, ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి



**నర్మెట్ట, నవంబర్ 11, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే స్వరాష్ట్రం సిద్ధించడంతోపాటు అభివృద్ధికి నోచుకుందని అన్ని వర్గాల కళ్ళల్లో ఆనందం నింపిందని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. కాంగ్రెస్ గత 55 ఏళ్లుగా రాష్ట్రానికి ఒరగపెట్టింది ఏమీ లేదని ఎన్నికలు వచ్చాయి కాబట్టి మేమున్నామంటూ వట్టి మాటలతో మభ్యపెట్టడానికి నాయకులు వస్తారని వారి మాట వినకుండా బిఆర్ఎస్ ని గెలిపించి కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతోపాటు హనుమంతపూర్ పలు తండాలలో శనివారం ప్రచారం నిర్వహించిన ఆయన కాంగ్రెస్, బిజెపి లను దుయ్యబట్టారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింత కింది సురేష్, కమలాకర్ రెడ్డి, హనుమంతపురం సర్పంచి పగడాల విజయ నర్సయ్య, మల్కాపేట సర్పంచి భూక్య రవి రజిత, బొంకూర్ సర్పంచ్ శంకర్ నాయక్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పల్లా నీలిమ



**నర్మెట్ట, నవంబర్ 11, మనం న్యూస్ :** మండలంలోని లోక్య తండాకు చెందిన బానోత్ పాండ్యా 70 అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందగా ఎమ్మెల్సీ, జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి నీలిమా రెడ్డి శనివారం భౌతిక కాయానికి పూలమాలలు వేసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తలను కోల్పోవడం పార్టీకి ఎంతో లోటని వారి కుటుంబానికి తామెప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఆమె వెంట పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిత్తకింది సురేష్, రాష్ట్ర నాయకుడు పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# సభకు తరలిన మాదిగలు



**నర్మెట్ట, నవంబర్ 11, మనం న్యూస్ :** హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థా పక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన మాదిగ విశ్వరూప మహాసభకు మండలంలోని పలు గ్రామాల నుండి శనివారం మాదిగలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చుంచు రాజు, గద్దల కిషోర్, కొంపెల్లి అంబేద్కర్ ఆధ్వర్యంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు ధర్నాలు చేపట్టిన ప్రభుత్వాలు స్పందించకపోవడం విచారకరమన్నారు ఈ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీపై నమ్మకంతో ఉన్నామని వర్గీకరణకు హామీ ఇచ్చిన పార్టీ ఎన్నికల్లో గెలిపిస్తామని వారికి మద్దతు ప్రకటిస్తామని తెలిపారు ఈ సందర్భంగా 250 మందికి పైగా ఆరు బస్సుల్లో తరలి వెళ్లారు.

## మాదిగల విశ్వరూప సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**బచ్చన్నపేట, నవంబర్ 11, మనం న్యూస్ :** శనివారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు బయలుదేరారు బచ్చన్నపేట ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ, జిల్లా కార్యదర్శి ఆల్వాల రాజు మాదిగ, సీనియర్ నాయకుడు అలవాల నర్సింగరావు మాదిగ, పడమటి కేశవపూర్ సర్పంచ్ గిద్దల రమేష్ మాదిగ, మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారు మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు పైసా ప్రసాద్ మాదిగ, కర్రె నరేష్ మాదిగ, అల్వాల రాజేష్ మాదిగ, వేచర్ని వెంకటేష్ మాదిగ, గోపాల్ మాదిగ, కర్రే భాస్కర్ మాదిగ తదితరులు వున్నారు.

## కొయ్యూరులో బిఆర్ఎస్ పార్టీ ఇంటింట ప్రచారం



**మల్హర్, నవంబర్ 11, మనం న్యూస్ :** మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం లో బాగంగా బిఅర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజోద్దీన్ గ్రామ సర్పంచ్ సిద్ది లింగమూర్తి, గ్రామ శాఖ అద్యక్షులు శేకర్, ఎస్టీ సెల్ అద్యక్షులు రమేష్, బూత్ కన్వీనర్ రవి, వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ, సరిత చందర్, నరేష్, సాగర్ శ్రీకాంత్, కిష్టయ్య, వికాస్ రాజ్, బాపు, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




**చిల్పూర్, నవంబర్ 11, మనం న్యూస్ :** ప్రజాస్వామ్యంలో విలువైనది ఓటు హక్కు మాత్రమేనని, అలాంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగము చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పిలుపు నిచ్చారు. మండలంలోని పకీర్ తండాలో ఓటు హక్కు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, పౌర సమాచార శాఖ అధికారుల ఆదేశానుసారం ఓటు హక్కు అవగాహనపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సాంస్కృతిక కళాకారులు తెలిపారు. అందులో భాగంగానే శనివారం స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఓటు హక్కు పై ప్రజలను చైతన్య పరిచే విధంగా కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. కళాకారులు ఆట,పాట, మాటలతో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పిన్నమల్ల సాంబయ్య, గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, భావన్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, ఎడవెల్లి విజయ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార జోరు పెంచిన సతీష్ బాబు

**-పొన్నం ప్రభాకర్ పెప్పర్ స్ప్రే వల్ల మతిభ్రమించి మాట్లాడుతున్నాడు**

**-భీమదేవరపల్లి మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం**



**భీమదేవరపల్లి, నవంబర్ 11, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, రాంనగర్, మంగళపల్లి, విశ్వనాథ కాలనీ, వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామాలలో హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామ గ్రామాన ప్రజలు సతీష్ కుమార్ కు బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులతో, డప్పు చప్పులతో, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికలు ఇంచార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ లతో కలిసి ఈనెల 30 వ తారీకు జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, హుస్నాబాద్ మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేశానని ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగుతుందని ప్రజలందరూ ప్రతిపక్ష పార్టీ నాయకుల కలబొల్లి మాటలకు ప్రలోభాలకు గురికావద్దని పొన్నం ప్రభాకర్ పార్లమెంట్లో పేపర్స్ స్ప్రే చేసినప్పటి నుండి మతి భ్రమించి మాట్లాడుతున్నాడు ఆయన మాటలు పట్టించుకోవద్దు కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపరచాలని కారు గుర్తుకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి భూ నిర్వాసితులకు దేశంలో ఇప్పటివరకు ఏ ప్రాజెక్టుకు ఇవ్వనటువంటి పరిహారాన్ని ఇప్పించానని, ప్రతిపక్షాలు కాళ్లలో కట్టె పెట్టినట్టుగా అనవసరమైన కేసులు వేయించిన కేసులన్నీ వీగిపోయాయని ఎన్నికల తర్వాత గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సతీష్ కుమార్ పునరుద్ఘాటించారు. అభివృద్ధి నిరోధకులైన కాంగ్రెస్, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలకు ప్రజలందరూ తమ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# బిజెపిలో భారీగా చేరిన యువకులు, మహిళలు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్, నవంబర్ 11, మనం న్యూస్ :** వరంగల్ డివిజన్ 27, గిర్మజిపేటలోని యువకులు, మహిళలు శనివారం భారీగా భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ బిజెపి అభ్యర్థి, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు ఆకర్షితులై ప్రజలందరూ కూడా నేడు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. కాషాయం తోనే ప్రజా ప్రయోజనం చేకూరుతుంది అని ప్రజలు కూడా బలంగా నమ్ముతున్నారని అన్నారు. ఈసారి రాష్ట్రంలో కూడా బిజెపి కి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనిక్, సందీప్, నరేష్, పవన్ కళ్యాణ్, రాహుల్, ఉదయ్, కిరణ్, శివ, సాయి చరణ్, రాకేష్, మహేష్, రమేష్, అభినయ్, శివకుమార్, సాయి తేజ, సాయికిరణ్, గొర్రె అభినయ్, పవన్ కుమార్, సబిత, సమత, సరోజన, సుజాత, రమేష్, అనిత, సరళ, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరిన నాయకులు



**వర్ధన్నపేట, నవంబర్ 11, మనం న్యూస్ :** వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల స్కీములకు ఆకర్షితులై సుమారు 20 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైస సురేష్, నీరటి సమ్మయ్య ల ఆధ్వర్యంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి నాగరాజు పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీనే గెలువాలి



**నడికూడ, నవంబర్ 11, మనం న్యూస్ :** జై తెలంగాణ అని నినదించలేని ఢిల్లీ గులాముల పార్టీలను తెలంగాణ నుండి తరిమికొట్టాలని పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం నడికూడ మండలం పులిగిళ్ళ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ గులాముల పార్టీలను తెలంగాణ నుండి తరిమికొట్టాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీనే గెలువాలని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో లేవని అన్నారు. అక్కడ చేయలేని ఆ పార్టీలు ఇక్కడ ఎదో చేస్తామని చెల్లని హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. అవన్నీ ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని అన్నారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వరికోల్ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నాం. గత ఎన్నికల్లో విధంగానే వన్ సైడ్ గా కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో పాపం అంటే ఐదేళ్లు వెనక్కి పోతాం

-మాయ మాటలు నమ్మి మోసపోకూడదు
-మూడోసారి తెలంగాణలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
-ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి



**టేకుమట్ల, నవంబర్ 11, మనం న్యూస్ :** అయ్యో పాపం అంటే ఐదేళ్లు వెనక్కి పోతామని భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం వేలకోట్ల నిధులు తీసుకువచ్చి అహర్నిశలు కృషి చేశానని మళ్లీ ఆశీర్వదించి గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాఘవపూర్, గర్మిళ్లపల్లి, వెలిశాల, రామకృష్ణాపూర్ వి బుర్నపల్లి, ద్వారకపేట, వెంకట్రావుపల్లి గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కి కోలాట బృందాలు, మహిళలు, బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఓట్ల కొరకు గ్రామాలలోకి వచ్చే మాయదారి పార్టీల మాటలు నమ్మి మోసపోకూడదు అన్నారు. రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి పట్టం కట్టాలని గ్రామాల ప్రజలు గ్రామాలలో చర్చ పెట్టుకోవాలని ఏ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుంది, ఏ పార్టీని గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు ఆలోచన చేయాల్సిన సమయం వచ్చింది అన్నారు. ఆశ కోసం వచ్చే నాయకులను తిరస్కరించి ఆశయం కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లకు మేనమామ అయ్యాడన్నారు. రైతుబంధుతో రైతు బాంధవుడు అయ్యాడని, రైతు చనిపోతే రైతు కుటుంబానికి అండగా ఉంటూ రైతు బీమా అందిస్తూ రైతు కుటుంబానికి భరోసా కల్పించారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రైతుబంధు 16 వేలు, 5 లక్షల రైతు బీమా, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతికుటుంబానికి 5 లక్షల బీమా, అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్నబియ్యం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటుగా ఇండ్ల మంజూరు, అగ్రకులాల నిరుపేద విద్యార్థులకు నియోజకవర్గానికి గురుకుల నిర్మాణం, ఆసరా పెన్షన్ 5016 దివ్యాంగులకు దశలవారీగా పింఛన్ 6 వేలు, అర్హులైన పౌరులందరికీ కేసీఆర్ ఆరోగ్యారక్ష పథకం కింద ఆరోగ్య భీమా పరిమితి15 లక్షలకు పెంపు, అర్హులైన పేద మహిళలకు సౌభాగ్య లక్ష్మీ పథకం కింద 3 వేలు, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే మరొకసారి అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్ అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్ల వెంకట్రావు ఎన్నికల ప్రచారం

-హంగు ఆర్భాటాలకు కొదవే లేదు కాని ప్రచారంలో ప్రజా ఆదరణ కరువు
-ఆశించి వచ్చిన వారే తప్ప అభిమానులు లేకపాయే
-కమిటీ లను పటిష్టం చేయకపోతే పాత ఫలితాలే పునరావృతం



**వాజేడు, నవంబర్ 11, మనం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారం శనివారం వాజేడు మండలంలో నిర్వహించారు. మండలంలో శనివారం ఉదయం 6 గంటల నుండి టేకులగూడెం, చంద్రుపట్ల, పేరూరు, కృష్ణాపురం, కడేకల్, ధర్మవరం, చెరుకూరు మీదుగా చీకుపల్లి వరకు ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. ప్రచారంలో మండలంలో గల కార్యశీల కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో తెల్లం కాన్వాయ్ ని అనుసరించగా బిఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పాటల రూపంలో, ఆటల రూపంలో, కళాకారులతో, డీజే చప్పులతో, నిర్వహించిన ప్రజా ఆదరణ మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. వెంకట్రావు ప్రచార రథం గల్లి గల్లి తిరిగిన ప్రజలు ఇళ్ళ నుంచి బయటకు రాకపోవడం గమనార్హం. గతంలో బిఆర్ఎస్ అభ్యర్థి వస్తున్నాడని తెలిసి పూలదండలతో కుంకుమ తిలకం దిద్ది ఆహ్వానించిన ప్రజలు ఈరోజు రోడ్డెక్కి చూడకపోవడం ప్రశ్నార్థకంగా మారిందని కొంతమంది విశ్లేషకుల అభిప్రాయం. వెంకట్రావు వృత్తిరీత్యా వైద్యుడు, తన వృత్తి ద్వారా అనేకమంది ప్రజానీకానికి సేవలు అందించిన అవి వాజేడు మండల ప్రజలకు చేరువ కాలేదని చెప్పవచ్చు. కాగా మండలంలో బిఆర్ఎస్ నాయకుల మధ్య అంతర్యుద్ధం వర్గ పోరు రాజకీయ పార్టీల మార్పులు ప్రజలు గమనిస్తున్నారని తెలిసిపోతుంది. బందుల పేరుతో బహుజన ప్రజానీకాన్ని బంధించిన బిపార్టీ కి భయంతో మొక్కుబడిగా వచ్చిన వారే తప్ప భక్తితో అభ్యర్థి గెలుపు కోసం పనిచేసేవారు తక్కువ సంఖ్యలో ఉన్నారనే చెప్పవచ్చు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వెంకట్రావు అంతర్గత విషయాలను అధ్యయనం చేస్తూ మండలంలో గల కొంతమంది నాయకులతోపాటు ఓటరుకు చేరువయ్యే ప్రయత్నం చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని ప్రజల అభిప్రాయం.

**హంగు ఆర్భాటాలకు కొదవేలేదు**

శనివారం ఉదయం వాజేడు మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అంగు ఆర్భాటాలకు కొదవలేదని చెప్పవచ్చు. డబ్బులు కోలాటాలు, కళాబృందాలు, డీజే చప్పుళ్లతో కెసిఆర్ పై అనేక రకాలైన పాటలతో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకు తెలియపరిచే విధంగా ఏది తక్కువ కాకుండా ఘనంగా నిర్వహించారు.

**ప్రచారంలో ప్రజా ఆదరణ కరువు**

అనేక హంగులతో, నాట్య బృందా లతో వీధి వీధి ప్రచార నిర్వహించిన ప్రజలు మాత్రం పట్టనట్టుగా వాళ్ల వాళ్ల పనిలో నిమగ్నమైనారు. అభ్యర్థి ప్రచార మునకు వస్తున్నాడు అంటే వీధి వీధినా బ్రహ్మరథం పట్టే ప్రజలు పలుచ పలుచగా ఉండడంతో అభ్యర్థికి నిరాశ ఎదురయిందని మండలంలో కొంత మంది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

**ఆశించి వచ్చేవారే తప్ప అభిమానులు లేకపాయే...**

అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి మండల స్థాయి నాయకులు పిలిచిన వెంటనే వెళ్లకపోతే ఏమి కోల్పోతామో అనే భయంతో మొక్కుబడిగా వెళ్ళిన వారే తప్ప అభిమానుల సంఖ్య తక్కువే అని చెప్పవచ్చు, అధికారంలో ఉన్నప్పుడు బంధువుల పేరుతో కొంతమందిని బందీ చేసి వాడుకుంటున్నారనీ ప్రజలు చెవులు కొరుకుంటున్నారు.

**కమిటీలను పటిష్టం చేయకపోతే పాత ఫలితాలే పునరా పునరావృతం...**

గత అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలబడిన తెల్ల వెంకట్రావు అప్పటి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఇప్పటికంటే గొప్పగా బైక్ ర్యాలీలు రోడ్ షో లు నిర్వహించి మండల స్థాయి నాయకులను నమ్ముకొని గంపెడు ఆశలతో ఉన్న వెంకట్రావు ఓటమి చవి చూడవలసి వచ్చింది. అప్పటినుండి వాజేడు మండల ప్రజలకు వెంకట్రావు ముఖం ఎలా ఉంటుందో తెలియకపోగా మధ్యలో రాజకీయ లబ్ధి కోసం పార్టీలను మార్చి మళ్లీ సొంత కొట్టుకు చేరిన తెల్లంపై కొంతమంది నాయకులు గుర్రుగా వ్యవహరించ సంఘటనలను ప్రజలు గమనిస్తున్నారు కాబోలు ప్రజాదారణ కరువైందని చెప్ప వచ్చు. ఇప్పటికైనా అంతర్గత విషయాలపై దృష్టి సాధించి గ్రామ కమిటీలతో నేరుగా మాట్లాడి పటిష్టపరిస్తేనే విజయం సాధ్యమవుతుంది.

## జనరల్ అబ్జర్వర్ హెచ్ఎన్ గోపాలకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**హనుమకొండ, నవంబర్ 11, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా లో జరుగు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జనరల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్ఎన్ గోపాలకృష్ణ ను నిట్ (ఎన్ఐటి) లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్త పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ అందించారు.

## భూపాలపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే

-గండ్ర సత్యనారాయణ రావు



**శాయంపేట, నవంబర్ 11, మనం న్యూస్ :** భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాల్సిందేనని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండలం లోని పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన గౌడ సంఘం పాలకవర్గం అధ్యక్షులు తడుక శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మార్క జితేందర్ మరియు గ్రామ ఉపసర్పంచ్ గట్టు సుజాత రవి పాలకవర్గ సభ్యులు తడుక తిరుపతి తడుక శ్రీనివాస్ తడుక రవి గట్టు అశోక్ ఐలి నరేందర్ రావర్తి సమ్మయ్య తో పాటు గౌడ కులస్తులు సుమారుగా 200 మంది మరియు శాయంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యురాలు వల్పదాసు శ్వేత వెంకటరమణ మరియు గ్రామానికి చెందిన పాలకవర్గ సభ్యురాలు ఒంటేరు సునీత కాంగ్రెస్ పార్టీలోకి రాగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలలోకి తీసుకెళ్లి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పార్టీలో చేరిన వారికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు తడక కుమారస్వామి తిరుపతి చిందం రవి మారపల్లి బుజ్జన్న బాసని శంకర్ వైనాల కుమారస్వామి హైదర్ రాజిరెడ్డి మామిడిపల్లి సాంబయ్య రవిపాల్ కట్టయ్య శ్రీనివాస్ చంద్రమౌళి బక్కన్న జగన్ సదానందం తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అదోగతి పాలే

**-హైదరాబాదులో ఉన్న వాళ్ళు కావాలా అందుబాటులో ఉన్నవారు కావాలా**

**-కడియం శ్రీహరి**



**చిల్పూర్, నవంబర్ 11, మనం న్యూస్ :** కాంగ్రెస్ కు ఓటు వేస్తే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అధోగతి పాలవుతుందని బిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్పూర్ మండలంలోని గార్లగడ్డ తండా, ఫతేపూర్, కృష్ణాజి గూడెం, పల్లెగుట్ట, దేశాయ్ తండా, నష్కల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన ఆశీర్వాద సమావేశాల్లో పాల్గొన్న కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరొకసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం కూడా అధోగతి పాలవుతుందని ఆయన హెచ్చరించారు. అంతేకాక హైదరాబాదులో ఉంటున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సింగపురం ఇందిరా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సేవలు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. అలాంటి వారికి ఓటు వేసి గెలిపిస్తే స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం వల్లకాడవుతుందని ఆయన అన్నారు. గతంలో మూడు పర్యాయాలు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఎంపీగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరొక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి, మరింత అభివృద్ధి చేస్తానని ఆయా గ్రామాల ప్రజలకు కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాకముందు రాష్ట్ర మంత్రిగా ఉండి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామంలో చేపట్టామని, తెలంగాణ వచ్చాక కూడా తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కిందని, ఆయన బాటలోనే తాము నడుస్తూ కేసీఆర్ ఆలోచనల మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందు వరుసలో ఉంచేందుకు అనునిత్యం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో 24 గంటల విద్యుత్తు, సాగునీరు, తాగునీరు ఇలాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటున్న తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. మాయ మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే నియోజకవర్గం అదోగతి పాలవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందజేస్తుంటే ఆ విషయాన్ని మరిచిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని కడియం శ్రీహరి అన్నారు. కర్ణాటక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తెలంగాణ పర్యటనలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో ఐదు గంటల విద్యుత్తును అందిస్తున్నామని గొప్ప చెప్పుకోవడంలో ఎలాంటి ఆంతర్యమని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి 24 గంటల విద్యుత్తును సరాపర చేస్తుంటే ఆ విషయాన్ని కాస్త పట్టించుకోకుండా తెలంగాణ రైతులను పక్క ద్రోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రకటించే మాయమాటలకు లోను కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చిల్పూరు గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, చిల్పూర్ ఎంపీపీ సరిత బాలరాజ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల ఆత్మ గౌరవం పెంచింది కేసీఆర్ ప్రభుత్వమే





**-జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**బచ్చన్నపేట, నవంబర్ 11, మనం న్యూస్ :** ముదిరాజుల ఆత్మ గౌరవం పెంచి రాష్ట్రంలో సముచిత స్థానం కల్పించింది కేసీఆర్ పాలనలోనే అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం బచ్చన్నపేట పేట మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్లో ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనగామ నియోజకవర్గ ముదిరాజుల ఆశీర్వాద సభలో పాల్గొన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆ విధంగా మాట్లాడారు. అంతేగాదు ప్రతి ఒక్కరికి ఇష్టమైన పండు సీతఫల్, ఇష్టమైన వంటకం చేపల కూర ఈ రెండు అందించేది మన మ్మిడిరాజులేనన్నారు. కేసీఆర్ సారథ్యంలోనే మాత్స్య సంపద పెరిగిందన్నారు. ఈ పాలనలోనే చెరువుల పూడికలు, చెరువు సమర్థ్యంతో ప్రతి ఒక్క మత్స్య కారుడికి ఎకరా పంచోటు అయ్యిందన్నారు. ప్రతి మత్స్యకారుడికి లక్షల ప్రమాద భీమా, ఉచిత చేపల పంపిణీ, టు విల్లర్, ఫోర్ విల్లర్ బండ్లను ఈ ప్రభుత్వం అందించిందన్నారు. అనంతరం బండ ప్రకాష్ మాట్లాడుతూ మన ముదిరాజులకు రాజకీయ జీవం పోసింది బిఆర్ఎస్ పార్టి అన్నారు. అంతేగాదు కొకపేటలో కోట్ల విలువ చేసే 5 ఎకరాల భూమిని మత్స్యకారులకు ఈ ప్రభుత్వం అందించిందన్నారు. కొందరు పిచ్చి ప్రేలాపలలు మాట్లాడుతున్నారని ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడ కేటాయించలేదని వాగుతున్నారని అది కారెక్టు కాదన్నారు, ఈ ధపా సిట్టింగ్ ఎమ్మెల్యేలాలకే సీట్లు కేటాయించగా, ఏడు మాత్రమే మిగలగ అందులో మూడు ఎస్సీ రిజర్వేషన్ లోనివే నన్నారు, మనకు సీటు కేటాయించలేదని బాధపడొద్దన్నారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడైన పల్లాను జనగామకు దూతగా పంపాడు కావున ప్రతి ముదిరాజు బిడ్డ ముందుండి పల్లాను అధిక మెజారిటీతో గెలిపించి మరింత అభివృద్ధి కి తోడ్పడుచుకోవాలని పిలుపునిచ్చారు. ముదిరాజు మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, మత్స్య శాఖసొసైటీ జిల్ల చైర్మన్ నీల రాజు, రాష్ట్ర ముదిరాజు మహాసభ ఉపాధ్యక్షులు వళ్ళబోయిన అశోక్ , సొసైటీ డైరెక్టర్ నిమ్మల స్వామి, బచ్చన్నపేట అధ్యక్షులు గంగరబోయిన ఉప్పలయ్య, కల్నల్ మాచర్ల బిక్షపతి, కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ గీస బిక్షపతి, కట్ల సదానందం, జిల్లా ముదిరాజు మహిళధ్యక్షురాలు రేఖ, జల్లి సిద్దయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట మండలం వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక



**బచ్చన్నపేట, నవంబర్ 11, మనం న్యూస్ :** బచ్చన్నపేట మండలం వడ్డెర సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా శివరాత్రి రాజు, శనివారం మండలంలోని శ్రీనిధి గార్డెన్లో జనగామ జిల్లా కార్యదర్శి శివరాత్రి రాజనర్సు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు హాజరైయినట్లు తెలిపారు. వారి సమక్షంలో మండల కమిటి ఎన్నుకొగా అధ్యక్షుడిగా శివరాత్రి రాజు, గౌరవ అధ్యక్షులు గొలుసుల కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి బాలరాజు, ప్రధాన కార్యదర్శి దండుగుల రాజు, ఉపాధ్యక్షులుగా కొమ్మురాజు, కిష్టయ్య, బోదాసు నర్సయ్య, శివరాత్రి కొండయ్య, కార్యదర్శులు గొలుసుల సమ్మయ్య, దండుగుల రాజు, కొనురే యాదగిరి, కోశాధికారి బోదాసు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి బోదాసు సంపత్, యూత్ మండల అధ్యక్షులు దండ్ల కనకరాజు, సోషల్ మీడియా కన్వీనర్ దండుగుల మురళి కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివరాత్రి రాజు మాట్లాడుతూ వడ్డెర కులంను సమాజంలో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బోదాసు రమేష్, వెంకటేష్, మండలంలోని ఆ కులస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నేత బియ్యం సహాయం



**జనగామ, నవంబర్ 11, మనం న్యూస్ :** ఇటీవల మండలంలోని పెంబర్తి గ్రామంలో మరణించిన నిడిగొండ నాగయ్య కుటుంబ సభ్యులను కలిసి, వారిని పరామర్శించి చలించిన బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు కొండబోయిన రాజు యాదవ్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ దశదినకర్మ కు ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యం సహాయం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో నెడిగొండ రాజు, చంద్రయ్య, నరసయ్య, చంద్రమౌళి, ప్రశాంత్, అజయ్, సాయి, సతీష్, బాలకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

## మైనారిటీలను మోసం చేసిన బిఆర్ఎస్, బిజేపీ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ టౌన్, నవంబర్ 11, మనం న్యూస్ :** వరంగల్ వెస్ట్ నియోజకవర్గం లో ప్రచారం అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ఆఫీసులో జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ముస్లిం క్రిస్టియన్ సిక్ మరియు మిగత మైనారిటీ లకు ఈ రాష్ట్రములో, కేంద్రంలో అన్యాయం జరిగింది అన్నారు. కెసిఆర్ అబద్దపు హామీ 12 శాతం రిజర్వేషన్ ఓట్ల కోసమేనాని ప్రజలకు అర్థం అయ్యింది. మైనారిటీ లకు ఇప్పటి వరకు చదువు ఆరోగ్యం అభివృద్ధి కాంగ్రెస్ చేసింది మళ్ళీ మిమ్మల్ని కంటికి రెప్పలా చూసుకోటానికి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించండి అని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో తోఫిక్ మధు తదితరులు పాల్గొన్నారు.

## సృజోత్సవాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన సిద్ధార్థ విద్యార్థులు

### -అభినందించిన విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి



**చెన్నారావుపేట, నవంబర్ 11, మనం న్యూస్ :** మండల కేంద్రం లోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు సృజన ఉత్స వాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శనివారం తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాలోతు తరుణ్ కుమార్, బి శివానందలు ఈనెల 10 న వరంగల్ లోనీ లర్నస్ ల్యాండ్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సృజనోత్సవ పోటీలలో పాటల పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఈనెల 15 న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను. చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండేం కరుణాకర్ రెడ్డి జగదీశ్వర్ వెంకటేశ్వర్లు వీరాచారి, మేడి రమేష్, చేరాలు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్‌లో భవాని రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 11, మనం న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలో బుడగ జంగాల జాయినింగ్ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ మరికంటి భవాని రెడ్డి పాల్గొన్నారు.

## గద్వాల్ నియోజకవర్గ క్యాంపేయిన్ లో పాల్గొన్న భవాని రెడ్డి



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 11, మనం న్యూస్ :** గట్టు మండలం గద్వాల్ నియోజకవర్గం గట్టు మండలం క్యాంపేయిన్‌లో సరిత తిరుపతయ్య తరపున టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ మరికంటి భవాని రెడ్డి ప్రచారం నిర్వహించారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌కు 80 సీట్లు రావడం ఖాయం





**-కేంద్ర మాజీమంత్రి పోరిక బలరాం నాయక్**

**-ఇందిరమ్మ పాలన వస్తేనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి**

**-నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి**

**చెన్నారావుపేట, నవంబర్ 11, మనం న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్లు రావడం ఖాయమని కేంద్ర మాజీ మంత్రి, మహబూబాబాద్ మాజీ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని తిమ్మరాయిని పహాడ్, పాపయ్యపేట, బోజేర్వు గ్రామాలలో నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 80 సీట్లు గెలవబోతున్నామని నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. గ్రామాల్లోని ప్రజలు, తండాలలోని గిరిజనులు చేయి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన వస్తేనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు బ్రోకర్ మాటలు చెబుతూ తిరుగుతున్నారని వారికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే వెంటనే అమలు చేస్తామన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, సర్పంచులు తూటి పావని రమేష్, సిద్ధన రమేష్, తప్పెట రమేష్, తొగరు చెన్నారెడ్డి, బొంత శ్రీను, బండి హరీష్, జోరు వీరయ్య, కుండె కుమార స్వామి, పోలెపల్లి బిక్షపతి, తిమ్మరాయిని పహాడ్ గ్రామ అధ్యక్షులు ఏటుకూరి జయరాజ్, రాధారపు బిక్షపతి, కంచ ప్రభాకర్, చిప్ప ఈశ్వర్, జర్నెస్, ఏటుకూరు దేవదానం, ప్రవీణ్, మంద నరేష్, మందరాజు, విజయ్, కొండవీటి పాపారావు, నవీన్, జోజి, శౌరి రాజ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం







**ధర్మసాగర్, నవంబర్ 11, మనం న్యూస్ :** రెడ్ క్రాస్ హనుమకొండ: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ధర్మసాగర్ మండలం, సాయిపేట గ్రామంలోని గ్రామపంచాయతీ లో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహాకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని, ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్ క్రాస్ హనుమకొండ పాలకవర్గానికి కృత్ఞతలు తెలియచేసినారు. ఈ ఆరోగ్య శిబిరంలో ఈ ఆరోగ్య శిబిరంలో సర్పంచ్ మామిడి రవీందర్, ఉపసర్పంచ్ మారగోని రాజు, రెడ్ క్రాస్ డాక్టర్లు జి. కిషన్ రావు, డా టి. మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, అనిల్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు: కేశోజు రమేష్, ఎంఎ రహీం, మేకల రమేష్ మరియు వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంతి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

**చెన్నారావుపేట, నవంబర్ 11, మనం న్యూస్ :** శనివారం చెన్నారావుపేట మండలంలోని పాత ముగ్ధంపురం గ్రామానికి చెందిన 60 కుటుంబాలు నేడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి



సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 3న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని అన్నారు, అంతే కాకుండా ఏకకాలంలో 2లక్షల ఋణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు ,ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తు పైన ఓటు వేసి తన గెలుపులో భాగస్వాములు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గూటికి వెంకటాపురం ఎంపీపీ

**-కేటీఆర్ సమక్షంలో శనివారం చేరిక**

**-భద్రాద్రి బిజెపి టికెట్ ఆశించి భంగపడ్డ సతీష్**




**వెంకటాపురం నూగురు, నవంబర్ 11, మనం న్యూస్ :** వెంకటాపురం ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ శనివారం సాయంత్రం మంత్రి కేటీఆర్ సమక్షంలో హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకటాపురం ఎంపీపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది సంవత్సరం నెల క్రితం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన హామీ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. భద్రాచలం ఎమ్మెల్యే టికెట్ బిజెపి పార్టీ తరఫున తనకే కేటాయిస్తారన్న హామీ మేరకు ఆయన బిజెపిలో చేరి ఆనాటి నుండి చురుకుగా నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. చర్ల, వెంకటాపురం, వాజేడు, దుమ్ముగూడెం మండలాల్లోని మారుమూల ఆదివాసి ప్రాంతాల్లో సైతం పర్యటనలు చేసి పలు పోరాటాలకు శ్రీకారం చుట్టారు. బిజెపిని మారుమూల ప్రాంతాల్లో మరింత విస్తరించడానికి కృషి చేసిన ఆయన తనకే బిజెపి నాయకత్వం భద్రాద్రి టికెట్ ఖరారు చేస్తుందని భావించారు. కానీ ఇటీవల జరిగిన అనూహ్య పరిణామాలతో భద్రాద్రి బిజెపి టికెట్ ధర్మారావుకు కేటాయించడంతో సతీష్ అలకబూనారు. బిజెపిలో తనకు పెద్దదిక్కుగా ఉన్న గరికపాటి మోహన్రావు ఆశీస్సులతో తనకు ఎలాగైనా భద్రాద్రి టికెట్ వస్తుందని ఆశించిన చెరుకూరి సతీష్ కు నిరాశ మిగిలింది. తనను నమ్మించి మోసం చేసిన బిజెపి పార్టీకి ఆయన రాజీనామా చేస్తూ శనివారం సాయంత్రం హైదరాబాదులో కేటీఆర్ సమక్షంలో బి ఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వెంకటాపురం ప్రాంతానికి చెందిన వి. ఆర్. ఎస్ సీనియర్ నాయకుడు గూడపాటి శ్రీనివాసరావు, భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జి, ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు నేతృత్వంలో ఆయన బి. ఆర్. ఎస్ పార్టీలో చేరారు.

# మీ ఇంటి బిడ్డగా వస్తున్నా ఎమ్మెల్యే అభ్యర్థిగా...

**-ఒక్కఛాన్స్ ఇచ్చి గెలిపించండి !**

**-కన్నతల్లి పాలకుర్తి రుణం తీర్చుకునే అవకాశం కల్పించండి !**

**-డా.నరేందర్ పవార్**



**పాలకుర్తి, నవంబర్ 11, మనం న్యూస్ :** మీ బిడ్డగా వస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి, కన్నతల్లి పాలకుర్తి రుణం తీర్చుకుంటానని బి ఎం పి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా. నరేందర్ పవార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తిలో ఈసారి కచ్చితంగా చరిత్ర తిరిగా రాస్తామని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు అధిక శాతం కలిగిన మనలను 70 సంవత్సరాల దొరల గడీల పాలనను బద్దలు కొట్టాలని, కాలం చెల్లిన నాయకులను కూనోబెట్టాలని, నవ చరిత్రకు నాంది పలికి నవ శకాన్ని నిర్మించాలని, బాంచన్ నీ కాల్ మొక్కుతానే అవసరం అసలే లేదని, మన బిడ్డల భవిష్యత్తు కోసం,ఉద్యోగాల కోసం,రైతుల కోసం, బీసీలకు కుల జనగణన కోసం,33% మహిళా రిజర్వేషన్ బిల్లులో అన్ని కులాల వారీగా వాటా కోసం, ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వం%జ%హత్య చేస్తుదన్నారు. పాలకుర్తిలో ప్రభుత్వంనూతన ఆధునిక పడకల ఆసుపత్రుల విస్తరణ, ఆధునిక బస్టాండ్ నిర్మాణాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణాల కోసం, రిజర్వాయర్ల పూర్తి%జ% కాలేదన్నారు. పరాయి పార్టీల జండాలు, కండువాలు, కుర్చీలు మోయకుండా ఉండడం కోసం, ఆధిపత్య వర్గాల ముందు ఆత్మగౌరంతో నిలబడడం కోసం, ఈసారి ఎన్నికల్లో నిలబడుతున్నని,మీ చెమట నెత్తుటి బిడ్డనైన నన్ను ఆశీర్వదించి, ఒక్క ఛాన్స్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించలన్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్న విద్యావేత్తగా, పాలకుర్తి మట్టి వాసనలో ఓనమాలు నేర్చుకున్న యువనాయకుడిగా గుర్తించి ఏడు దశాబ్దాల ఆధిపత్య వర్గాల పాలనకు చరమగీతం పాడి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, అంబేద్కర్,చాకలి ఐలమ్మ, తాను నాయక్ గార్ల సిద్ధాంత పాలన రుచి చూపించాలని, బహుజన్ ముక్తి పార్టీ జండా పాలకుర్తి గడ్డపై రెపరెపలాడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర నాయకులు జనగామ జిల్లా అధ్యక్షులు బాలు జాదవ్, రాష్ట్ర నాయకురాలు స్మిత పవార పాలకుర్తి మండల ఇన్చార్జ్ మానుపాటి అశోక్ నియోజకవర్గ నాయకులు బుజ్జి, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బందుల పేరుతో వసూలు చేసిన డబ్బును వడ్డీతో సహా చెల్లించాలి



**వాజేడు, నవంబర్ 11, మనం న్యూస్:** వెంకటాపురం వాజేడు మండలాలలో కాంగ్రెస్ పోదెం వీరయ్య అనుచరులు దళిత బంధు పేరుతో పేద ప్రజల దగ్గర వసూలు చేసిన డబ్బును వడ్డీతో సహా తిరిగించాలని అదేవిధంగా బీసీ బందు పేరుతో బి ఆర్ఎస్ నాయకులు వసూలు చేసిన అక్రమ సొమ్మును పేద ప్రజలకు తిరిగి చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ సూడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. వాజేడు మండల పరిధిలో గల పాయ బాటల గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రవికుమార్ ప్రసంగిస్తూ అత్యంత బడుగు బలహీన వర్గాలైన దళితులు బీసీలను వదలకుండా పర్సంటేజీల పేరుతో దండుకోవడం అత్యంత హేయమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బందుల పేరుతో పేద ప్రజలు వడ్డీకి డబ్బులు తెచ్చి కట్టారని ఇప్పుడు అసలులో సగభాగం వడ్డీ అయిందని అందుకే వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని లేని పక్షంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ప్రచారానికి గ్రామాలలో వస్తే బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని. వాళ్ల నిరసనను చవి చూడవలసి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల నడ్డి విరిసే నాయకులు కాకుండా అనునిత్యం పేద ప్రజలతో కలిసి వాళ్ల సమస్యల పట్ల పోరాటాలు చేసే సిపిఎం పార్టీని ఆదరించి భద్రాచలం నియోజకవర్గం సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కారం పుల్లయ్యను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి రెడ్డి సాంబశివరావు, ఎండి దావూద్, రత్నం, రాజేందర్ కొప్పుల రఘుపతి, జజ్జరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బీమా, ప్రజలకు ధీమా - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**నడికూడ, నవంబర్ 11, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసరా పెన్షన్ ఇప్పుడు రూ. 2000 ఇస్తున్నామని, సీఎం కేసీఆర్ మళ్ళీ గెలిచిన తర్వాత రాబోయే రోజుల్లో రూ. 5000 కాబోతుందని అని తెలిపారు. పొలం ఉన్నోళ్లకు రైతు భీమా ఇస్తున్నారని మరి ఏ ఆధారం,ఏమి లేనివారు పొలం లెనోళ్ళ సంగతి ఏంటి ఆలోచించారని, అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ కేసీఆర్ బీమా అనే పథకం ప్రకటించారని, రాష్ట్రంలో తెల్ల కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా కల్పించబోతున్నాముని తెలిపారు. మరోసారి ఆశీర్వాదం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్మీ షరీఫ్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ఆరూరి



**వరంగల్ టౌన్, నవంబర్ 11, మనం న్యూస్ :** గ్యార్మీ షరీఫ్ సందర్భంగా గ్రేటర్ వరంగల్ 44 వ డివిజన్ లక్ష్మీపూర్ (పెన్షన్ పూర్) లో జరిగిన వేడుకలకు బిఅర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఆ అల్లా ఆశీస్సులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే గా 3 వసారి ఘన విజయం సాధించించాలని ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దైవ సేవకులు పాస్టర్ జాన్ విక్టర్ మృతి



**వాజేడు, నవంబర్ 11, మనం న్యూస్ :** ములుగు జిల్లా వాజేడు మండలం పాయ బాటల గ్రామంలో దైవ సేవకులు పాస్టర్ కట్ట జాన్ విక్టర్ ఆదివారం మృతిచెందగా సోమవారం తన స్వగ్రామములో అంత్యక్రియలు నిర్వహించారు. జాన్ విక్టర్ గత సంవత్సర కాలం నుండి క్యాన్సర్ తో బాధపడుతూ క్యాన్సర్ మహమ్మారి నుండి రక్షించుకొనుట కోసం సుమారు కోటి రూపాయలు ఖర్చుపెట్టినా ఫలితం లేక ఇంటి వద్దనే నివారణ చర్యలు చేపడుతూ ఉండగా ఆదివారం పరిస్థితి విషమించడంతో జిల్లా కేంద్రంలో ఉన్న ములుగు ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి వైద్యం చేయిస్తుండగా మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కాగా వృత్తిరీత్యా క్రిస్టియన్ దైవ సేవకులు కావడంతో భద్రాచలం నియోజకవర్గంలో గల అన్ని మండలాల నుంచి దైవ సేవకులు చివరి చూపు కొరకు భారీగా తరలివచ్చి పాస్టర్ కు నివాళులర్పించారు. ఎంతోమందికి సుపరిచితులు కావడంతో రాజకీయ నాయకులు సైతం వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం అందించారు. ఈ ఘటనతో దైవజనులు కన్నీరు మున్నీరయ్యారు.